Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శుక్రవారం 03-07-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :16 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# టీచర్లకు సర్కార్ ట్రీట్!



మిగతాది 2 లో..

**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు.. ఆకలితో అలమటించకుండా ఉండేందుకు గత ప్రభుత్వాలు.. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా తీసుకువచ్చింది. అంతేకాకుండా ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ బ్రేక్‌ఫాస్ట్, మిడ్ డే మీల్స్ పథకాలను ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేస్తోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలతోపాటు కాలేజీల్లో చదివే విద్యార్థులకు రెండు పూటలా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయానికి తెరతీసింది.

ఇక నుంచి విద్యార్థులకు మాత్రమే కాకుండా స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో పిల్లలకు చదువు చెప్పే ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి కూడా ఈ మధ్యాహ్న భోజన పథకంతోపాటు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న

**టీచర్లకూ ఉచిత అల్పాహారం, భోజనం**

**రేవంత్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం**

**ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో కొత్త అమలు**

**విద్యార్థులతో పాటు సిబ్బందికీ లబ్ధి**

**ఈ-కేబినెట్‌లో కీలక ఆమోదం**

**ఉపాధ్యాయులకు డబుల్ మీల్స్ సదుపాయం**

**విద్యా రంగంలో మరో సంక్షేమ అడుగు**

**అందరికీ పోషకాహారం.. ప్రభుత్వ నిర్ణయం**

తెలంగాణ తొలి ఈ-కేబినెట్ భేటీలో విద్యా రంగానికి సంబంధించి ఈ చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టారు.

# హైదరాబాద్‌లో కల్తీ మాంసం కలకలం



2 లో

**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం:** హైదరాబాద్ నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీల్లో కల్తీ మాంసం కలకలం గా మారింది. గురువారం ఉదయం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో వరుసగా భయంకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మేక మాంసంలో ఎద్దు మాంసాన్ని కలిపి (కల్తీ చేసి) విక్రయిస్తున్న ఒక ముఠా గుట్టు రట్టయింది.

# చర్చకు రాక తోక ముడిచారు

**జూపల్లి రాజీనామా చేయాలి**

**అప్పుల లెక్కలపై ప్రశ్నలు**

**గురుకుల టెండర్లపై ఆరోపణలు**

**చర్చకు ముందే అరెస్ట్**

**బండారం బయటపడుతుందనే భయం**

**ప్రభుత్వంపై హరీష్ తీవ్ర విమర్శలు**



2 లో

**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం:** జూపల్లి కృష్ణారావుకు చీము నెత్తురు ఉంటే వెంటనే రాజీనామా చేయాలని హరీష్ రావు అన్నారు. బుధవారం బీఆర్ఎస్ ప్రభుత్వం 8 లక్షల కోట్లు అప్పు చేసింది అన్నాడు, గురువారం 7 లక్షల కోట్లు అప్పు చేసిందని అంటున్నారని చెప్పారు. నిన్నటికి ఈరోజుకే లక్ష తగ్గిందా అని ప్రశ్నించారు. గురువారం చర్చ జరిగి ఉంటే రెండు లక్షలకో మూడు లక్షలకో ఒప్పుకునేవారని అన్నారు. కేటీఆర్ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరితే, జూపల్లి కృష్ణారావు నేను తెలంగాణ భవన్‌కు వస్తానని, సబ్జెక్ట్ లేక తోక ముడిచి వెళ్ళిపోయాడని ఎద్దేవా చేశారు.



2 లో

# ఢిల్లీలో ఉగ్రకుట్ర భగ్నం

**నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్**

**ప్రార్థనా స్థలాలే లక్ష్యం**

**రెండు విదేశీ పిస్టల్స్ స్వాధీనం**

**డ్రోన్లతో ఆయుధాల రవాణా**

**డ్రగ్స్ డబ్బుతో ఉగ్ర కార్యకలాపాలు**

**అంతర్జాతీయ నెట్‌వర్క్‌పై దర్యాప్తు**

# ఇంధన ధరలపై కేంద్రం క్లారిటీ



2 లో

**చమురు కంపెనీలకు భారీ నష్టాలు**

**రూ.2.1 లక్షల కోట్ల అండర్‌రికవరీ**

**సరఫరాకు ఎలాంటి ఆటంకం లేదు**

**అంతర్జాతీయ ధరలపైనే నిర్ణయం**

**కొత్త దేశాల నుంచి దిగుమతులు**

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



2 లో

**60 నుంచి 62 ఏళ్లకు పెంపు**

**రిటైర్డ్ ఉద్యోగులకు ఊరట**

**మళ్లీ విధుల్లో చేరే అవకాశం**

**సీనియారిటీ, ప్రమోషన్లకు రక్షణ**

# పూర్తిగా సద్వినియోగం చేసుకుంటాం



2 లో

**వీబీజీ రామ్‌జీ పూర్తి వినియోగం**

**గ్రామాల అభివృద్ధికి కేంద్ర నిధులు**

**కోడూరుకు రూ.5 కోట్ల బస్టాండ్**

**ఏది అడిగినా కేంద్రం సహకారం**

**నరేగా నిధులపై తీవ్ర విమర్శలు**

**'గొడ్డలి పార్టీ'పై చంద్రబాబు హెచ్చరిక**

**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** తిరుపతి జిల్లా ముక్కావారిపల్లె లో సీఎం చంద్రబాబు పర్యటించారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి వీబీ జీరామ్‌జీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వీబీజీరామ్‌జీ పథకాన్ని పూర్తి వినియోగించుకుంటామన్నారు. వీబీజీ రామ్‌జీ నిధులతో గ్రామాలు బాగుపడతాయని తెలిపారు. కోడూరు-వెంకటగిరి రహదారిని త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. రూ. 5 కోట్లతో కోడూరులో బస్టాండ్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది 'బిగ్ బాస్' డ్రామా

## కేంద్ర మంత్రి బండి సంజయ్



2 లో

# టీవీకే సర్కార్‌ను కూల్చే కుట్ర

**రూ.35 కోట్ల ప్రలోభం ఆరోపణ**

**ముగ్గురు నిందితులు అరెస్ట్**

**సర్కార్ కూల్చే కుట్ర ఆరోపణలు**

**టీవీకే-డీఎంకే మాటల యుద్ధం**

**గవర్నర్‌కు డీఎంకే ఫిర్యాదు**



2 లో

**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** తమ ఎమ్మెల్యేలు ఫిరాయింపులకు పాల్పడేందుకు బేరసారాలు సాగిస్తున్నారంటూ అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే బుధవారం పరస్పరం ఆరోపణాస్త్రాలు సంధించుకున్నాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు మాజీమంత్రి వీ సెంథిల్ బాలాజీ ప్రయత్నించారంటూ టీవీకే ఆరోపించగా, ఇద్దరు డీఎంకే ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకునేందుకు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, ఎండీఎంకే అధినేత వైకో కుట్ర పన్నారని డీఎంకే ఆరోపించింది. తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌కు వ్యతిరేకంగా విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినపుడు దానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరుతూ తిరునావుక్కరసు అనే వ్యక్తి తనను సంప్రదించినట్లు ఉతన్‌గరైకు చెందిన టీవీకే ఎమ్మెల్యే ఏఎస్ ఇళయరాజా చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

# హైడ్రా, జీహెచ్ఎంసీ కేవలం పేదల ఇళ్లనే కూలుస్తోంది

## తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం




2 లో

# 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం

**జులై 4న ప్రత్యేక సభ**

**మిడ్జిల్ ప్రజలకు కృతజ్ఞతలు**

**జెడ్పీటీసీ నుంచి సీఎంగా**

**ఆలయంలో ప్రత్యేక పూజలు**

**విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం**

**ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగం**

2 లో


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం



## పూర్తిగా సద్వినియోగం చేసుకుంటాం కేంద్రపథకంపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



ఏది అడిగినా ఇస్తున్నారు..

రాష్ట్రానికి ఏం కావాలని అడిగినా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెంటనే ఇస్తున్నారని తెలిపారు. మదనపల్లెలో హార్టీకల్చర్ క్లబ్ ఏర్పాటుకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చే వరకూ రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందన్నారు. 2019-24 మధ్య నరేగా నిధులను పక్కదారి పట్టించారని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ఉందని, దాంతో చాలా జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు.

## కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లది 'బిగ్ బాస్' డ్రామా : కేంద్ర మంత్రి బండి సంజయ్



**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య సాగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరు పార్టీల వైఖరిని ఎండగడుతూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు, ప్రతి విమర్శలు చూస్తుంటే పాపులర్ రియాలిటీ షో 'బిగ్ బాస్ ను తలపిస్తోందని ఎద్దేవా చేశారు. వారం ముందే రిహార్సల్ చేసుకుని మరీ ఇరు పార్టీల నేతలు పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారని, అబద్దాలు చెప్పడంలో వీరికి ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరు దానికి పూర్తిగా అర్హులవుతారని బండి సంజయ్ ఘాటుగా విమర్శించారు. నేతల డ్రామాలను చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.

అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలను, అక్రమాలను ప్రజల ముందుంచేందుకు బీజేపీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందంటూ కేంద్ర మంత్రి బహిరంగ సవాల్ విసిరారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో చర్చకు సంబంధించిన డేట్, టైం, వేదికను తామే ఫిక్స్ చేస్తామని, దమ్ముంటే గురుకులాల టెండర్లు, తెలంగాణను ముంచిన అప్పులు, అవినీతిపై చర్చకు రావాలని సవాల్ చేశారు. అదే వేదికపై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కేటాయించిన నిధులు, సంక్షేమ పథకాలపై కూడా చర్చించవచ్చని స్పష్టం చేశారు. నాయకులు ఇలాగే డ్రామాలాడితే జనం ఛీ కొట్టడం ఖాయమని హెచ్చరించిన బండి సంజయ్.. ఈ 'రాజకీయ బిగ్ బాస్ షో'లో ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' ఖరారు చేశారని, రాష్ట్రంలోనూ 'డబుల్ ఇంజిన్ సర్కార్' రావాలని ఆకాంక్షిస్తున్నారని తేల్చిచెప్పారు.

## హైదరాబాద్‌లో కల్తీ మాంసం కలకలం

### మేక మాంసంలో ఎద్దు మాంసం కలిపి హోటళ్లకు సప్లై

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు, స్థానిక పోలీసులు ఉమ్మడిగా జరిపిన మెరుపు దాడిలో నిందితుడు ఉస్మాన్ ఖురేషి అడ్డంగా బుక్కయ్యాడు.

50 కేజీల మాంసం సీజ్..

నిందితుడు ఉస్మాన్ ఖురేషి మల్లెపల్లి ప్రాంతంలో షాపు నిర్వహిస్తూ.. తక్కువ ధరకే వస్తుందనే ఆశతో మేక మాంసం లో పెద్ద మొత్తంలో ఎద్దు మాంసాన్ని మిక్స్ చేస్తున్నాడు. ఈ కల్తీ మాంసాన్ని నగరంలోని ఫేమస్ బిర్యానీ పాయింట్లు, హోటళ్లకు తక్కువ ధరకే గుట్టుచప్పుడు కాకుండా సప్లై చేస్తున్నట్లు అధికారుల విచారణలో తేలింది. పక్కా సమాచారంతో సదరు షాపుపై దాడి చేసిన టాస్క్‌ఫోర్స్ బృందం.. అక్కడ విక్రయానికి సిద్ధంగా ఉంచిన 50 కేజీల కల్తీ మాంసాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసింది. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? నగరంలో ఏయే హోటళ్లకు ఈ మాంసాన్ని సరఫరా చేశాడనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

## చర్చకు రాక తోక ముడిచారు: హరీష్

మొదటి పేజీ తరువాయి

గురుకుల టెండర్లలో అవినీతి జరిగింది కాబట్టే తమను చర్చకు వెళ్లకుండా అడ్డుకుని అరెస్ట్ చేయించారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వస్తారంటే హరీష్ రావు రావాలి, గన్ పార్క్ వద్దకు రావాలన్నారు.. సరే అని నేను వెళ్తుంటే అరెస్ట్ చేసి కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్లో బంధించారని చెప్పారు. అక్కడ కూడా కుర్చీ వేసి మంత్రులను చర్చకు రమ్మని ఆహ్వానించానన్నారు. చర్చలు జరిగితే బండారం అంతా బయటపడుతుందని భయంతో, చర్చలు జరగకుండా తమను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో మరో భారీ ఉగ్రకుట్ర భగ్నం.. నలుగురు అరెస్ట్



**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** దేశ రాజధాని ఢిల్లీలో భారీ ఉగ్రకుట్రను పోలీసులు భగ్నం చేశారు. పక్కా ఇంటెలిజెన్స్ సమాచారంతో రంగంలోకి దిగిన ఢిల్లీ ప్రత్యేక విభాగానికి చెందిన పోలీసులు నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో ముగ్గురు పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, మరొకరిని ఢిల్లీ నివాసి గా గుర్తించారు. నిందితులు దేశ రాజధానిలోని పలు కీలక పోలీస్ స్టేషన్లు, అత్యధిక రద్దీ ఉండే ప్రార్థనా స్థలాల (మతపరమైన ప్రాంతాలు) వద్ద ఇప్పటికే రెక్కీ నిర్వహించినట్లు పోలీసులు నిర్ధారించారు. పండుగల సీజన్ లక్ష్యంగా నగరంలో పెద్ద ఎత్తున దాడులు, పేలుళ్లకు వీరు ప్లాన్ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

అరెస్ట్ చేసిన నిందితుల నుంచి రెండు అత్యాధునిక విదేశీ పిస్టల్స్, 9 లైవ్ బులెట్స్, 5 మొబైల్ ఫోన్లను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు సరిహద్దుల అవతల ఉన్న ఉగ్రవాద శక్తులతో సంబంధాలు ఉన్నాయని, పంజాబ్ సరిహద్దుల గుండా డ్రోన్లను ఉపయోగించి ఆయుధాలను, భారీగా మాదకద్రవ్యాలను దేశంలోకి రప్పించినట్లు అధికారులు గుర్తించారు. ఈ డ్రగ్స్ విక్రయించగా వచ్చిన డబ్బును ఉగ్రవాద కార్యకలాపాలకు వాడుతున్నట్లు తేలింది. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న మరికొందరి కోసం ఢిల్లీ, పంజాబ్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు జల్లెడ పడుతున్నారు.

## 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం జులై 4న ప్రత్యేక సభ



**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం 20 ఏళ్లకు చేరుకోవడంతో.. తనకు రాజకీయంగా జన్మనిచ్చిన మిడ్జిల్ మండలం రుణం తీర్చుకోవాలని సంకల్పించారు. ప్రజాప్రతినిధిగా తన తొలి అడుగుకు అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలపాలని నిర్ణయించారు. జడ్పీటీసీ సభ్యుడి నుంచి రాష్ట్ర సీఎం వరకు సాగిన 20 ఏళ్ల రాజకీయ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ జులై 4న కృతజ్ఞత సభ నిర్వహించనున్నారు. రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానంలో మిడ్జిల్‌కు ప్రత్యేక స్థానం ఉంది. 2006 పరిషత్ ఎన్నికల్లో మిడ్జిల్ జెడ్పీటీసీగా ఆయన తొలి విజయం సాధించారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా, చివరకు సీఎంగా అంచెలంచెలుగా ఎదిగారు. ప్రజాప్రతినిధిగా రేవంత్‌రెడ్డి ప్రయాణం మొదలై జులై 4 నాటికి 20 ఏళ్లు పూర్తి కానున్నాయి. ఈ సందర్భాన్ని సాధారణ రాజకీయ కార్యక్రమంగా కాకుండా కృతజ్ఞత సమర్పణగా నిర్వహించాలని ఆయన నిర్ణయించారు. 'మీ బిడ్డను.. మళ్లీ వస్తున్నా. మీ ఆశీర్వాదం, ఆదరణతోనే రాష్ట్రానికి సేవ చేసే అవకాశం వచ్చింది' అనే భావంతో మిడ్జిల్ ప్రజల ముందుకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం ముందుగా ఊరుకొండ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తారు. అనంతరం తన తొలి రాజకీయ ప్రయాణంలో వెంట నడిచిన అనుచరులు, ఆత్మీయులు, ముఖ్య నేతలు, ఆనాటి పెద్దలతో ఆత్మీయంగా మధ్యాహ్న భోజనం చేస్తారు. మిడ్జిల్ సమీపంలో ఆనాటి లీడర్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిస్తారు. చివరగా మిడ్జిల్‌లో జరిగే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు.

అంచెలంచెలుగా..

విద్యార్థి దశలో ప్రజా కార్యక్రమాల్లో చురుకుగా ఉన్న రేవంత్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో స్వతంత్రంగానే అడుగుపెట్టారు. మిడ్జిల్ జెడ్పీటీసీగా గెలుపొందిన తర్వాత 2007లో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తర్వాత టీడీపీలో చేరి కొడంగల్ నుంచి 2009, 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరిన ఆయన, మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. తర్వాత టీపీసీసీ అధ్యక్షుడిగా పార్టీని నడిపించి, 2023లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారు. డిసెంబరు 7న తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం వారందరికీ పదవీ విరమణ వయస్సు పెంపు.!




**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, వివిధ సొసైటీలతో పాటు 9, 10వ షెడ్యూల్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు శుభవార్త తెలిపింది. వారి పదవీ విరమణ వయస్సును ప్రస్తుతం ఉన్న 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో వేలాది మంది ఉద్యోగులు నేరుగా ప్రయోజనం పొందనున్నారు.

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ కొత్త నిబంధనలు 2022 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలలో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా ఇకపై 62 ఏళ్ల వయస్సు వరకు తమ సేవలను కొనసాగించవచ్చు. అయితే 60 ఏళ్ల వయస్సులో ఇప్పటికే పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కూడా ప్రభుత్వం ఊరట కల్పించింది. అర్హులైన వారు తిరిగి విధుల్లో చేరే అవకాశం కల్పిస్తూ ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. దీంతో గతంలో రిటైర్ అయిన పలువురు ఉద్యోగులు మళ్లీ సేవల్లో చేరనున్నారు. అయితే తిరిగి ఉద్యోగంలో చేరే వరకు ఉన్న గ్యాప్ పీరియడ్‌కు ఎలాంటి జీతభత్యాలు చెల్లించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

కోర్టు ఉత్తర్వుల ఆధారంగా ప్రస్తుతం సేవలు కొనసాగిస్తున్న ఉద్యోగులకు పూర్తి స్థాయి సర్వీస్ బెనిఫిట్స్ వర్తిస్తాయని ప్రభుత్వం తెలిపింది. అలాగే నోషనల్ ప్రాతిపదికన వార్షిక ఇంక్రిమెంట్లు కూడా మంజూరు చేయనుంది. ఇక సీనియారిటీ, ప్రమోషన్ల విషయంలో కూడా ఉద్యోగులకు అనుకూల నిర్ణయం తీసుకుంది. ఉద్యోగంలో లేని కాలాన్ని సీనియారిటీ, పదోన్నతుల లెక్కల్లో పరిగణనలోకి తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఇకపోతే ఇప్పటికే పదవీ విరమణ చేసి పెన్షన్ పొందుతున్న ఉద్యోగులకు ప్రత్యేక నిబంధనలు వర్తింపజేయనున్నారు. తిరిగి ఉద్యోగంలో చేరాలనుకోని వారు 60 ఏళ్ల వయస్సులోనే రిటైర్ అయినట్లుగా కొనసాగేందుకు కూడా అవకాశం కల్పించారు. ఈ నిర్ణయానికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలకు వెంటనే పంపించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఉద్యోగుల సంఘాలు చాలా కాలంగా చేస్తున్న డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఇంధన ధరలపై కేంద్రం క్లారిటీ

**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో దేశీయ చమురు మార్కెటింగ్ సంస్థలు భారీ నష్టాలను చవిచూశాయని కేంద్ర పెట్రోలియం, సహజవాయు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ తెలిపారు. ఏప్రిల్ నుంచి జూన్ 30 వరకు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై మొత్తం రూ.74,781 కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. అయితే ఏప్రిల్-జూన్ మధ్య పెట్రోల్‌పై రూ.19,905 కోట్లు, డీజిల్‌పై రూ.1.44 లక్షల కోట్లు, ఎల్పీజీపై రూ.24,148 కోట్ల అండర్ రికవరీ నమోదైందని... ఈ మూడు కలిపి మొత్తం రూ.1.88 లక్షల కోట్ల అండర్ రికవరీగా ఉందని చెప్పారు. గత ఏడాది ఎల్పీజీపై వచ్చిన నష్టాలను కలిపితే మొత్తం అండర్ రికవరీ రూ.2.1 లక్షల కోట్లకు చేరిందని పేర్కొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పటికీ.. భారత్‌లో ఇంధన సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగలేదని స్పష్టం చేశారు. ముడి చమురు, డీజిల్, ఎల్పీజీ నిల్వలను ముందుగానే విభిన్న దేశాల నుంచి సమీకరించడం వల్ల సరఫరా నిరంతరంగా కొనసాగిందని తెలిపారు.

ధరల తగ్గింపుపై..

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశంపై స్పందించారు.. ప్రస్తుతం దేశంలో శుద్ధి చేస్తున్న ముడి చమురు రెండు నెలల క్రితమే అధిక ధరలకు కొనుగోలు చేసినదేనని చెప్పారు. అప్పటి అంతర్జాతీయ చమురు ధరలు, రవాణా వ్యయాలు ఎక్కువగా ఉండటంతో ప్రస్తుతం వాటి ప్రభావం కొనసాగుతోందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తక్కువగానే కొనసాగితే దేశీయంగా కూడా ధరలపై సానుకూల ప్రభావం కనిపించే అవకాశం ఉందని తెలిపారు. భారత్ ఇంధన దిగుమతుల వ్యూహాన్ని మరింత విస్తరించిందని వెల్లడించారు. గతంలో వాణిజ్య సంబంధాలు లేని దేశాల నుంచి కూడా చమురు, ఎల్పీజీ దిగుమతులు ప్రారంభించినట్లు చెప్పారు. అమెరికా నుంచి భారీ ఎత్తున ఎల్పీజీ కార్గోలను తెచ్చుకున్నామని.. వెనిజులా నుంచి కూడా ముడి చమురు కొనుగోలు ప్రారంభించామని తెలిపారు. భారత రిఫైనరీలు వివిధ రకాల ముడి చమురును శుద్ధి చేసే సామర్థ్యం కలిగి ఉండటమే ఇందుకు కారణమని వివరించారు.

భవిష్యత్తులో అంతర్జాతీయ చమురు ధరల్లో మరోసారి భారీ హెచ్చుతగ్గులు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హర్‌దీప్ సింగ్ పూరీ చెప్పారు. చమురు నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, ద్వైపాక్షిక భాగస్వామ్య దేశాలతో ఇంధన ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు.

## టీవీకే సర్కార్‌ను కూల్చే కుట్ర



**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** తమ ఎమ్మెల్యేలు ఫిరాయింపులకు పాల్పడేందుకు బేరసారాలు సాగిస్తున్నారంటూ అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే బుధవారం పరస్పరం ఆరోపణాస్త్రాలు సంధించుకున్నాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు మాజీమంత్రి వీ సెంథిల్ బాలాజీ ప్రయత్నించారంటూ టీవీకే ఆరోపించగా, ఇద్దరు డీఎంకే ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకునేందుకు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, ఎండీఎంకే అధినేత వైకో కుట్ర పన్నారని డీఎంకే ఆరోపించింది. తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌కు వ్యతిరేకంగా విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినపుడు దానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరుతూ తిరునావుక్కరసు అనే వ్యక్తి తనను సంప్రదించినట్లు ఉతన్‌గరైకు చెందిన టీవీకే ఎమ్మెల్యే ఏఎన్ ఇళయరాజా చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. తిప్పుకునేందుకు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, ఎండీఎంకే అధినేత వైకో కుట్ర పన్నారని డీఎంకే ఆరోపించింది.

వీరిలో తిరునావుక్కరసు అనే వ్యక్తి కూడా ఉన్నారు. టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారని వీరిపై పోలీసులు అభియోగాలు నమోదు చేశారు.

ఇందుకు ప్రతిఫలంగా తనకు రూ. 35 కోట్లు ఇస్తామంటూ తిరునావుక్కరసు ప్రలోభపెట్టినట్లు ఇళయరాజా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా ఉండగా తమ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి వారి చేత రాజీనామా చేయించడానికి ముఖ్యమంత్రి విజయ్ ప్రయత్నించారని ఆరోపిస్తూ డీఎంకే నిర్వాహక కార్యదర్శి ఆర్ఎస్ భారతి రాష్ట్ర గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు తమ పదవికి రాజీనామా చేస్తే జరిగే ఉప ఎన్నికల్లో వారి తరఫున ప్రచారం చేసి గెలిపించుకుంటానని విజయ్ మాటిచ్చారంటూ ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకో చేసిన ప్రకటనను భారతి ఉటంకించారు.

## హైడ్రా, జీహెచ్‌ఎంసీ కేవలం పేదల ఇళ్లనే కూలుస్తోంది: తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**న్యూస్ డెస్క్, 02 జూలై ఇది కద నిజం** చెరువుల ఆక్రమణ, ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాల నిర్మూలనకు పుట్టుకొచ్చిన హైడ్రా , జీహెచ్‌ఎంసీ తో కలిసి కేవలం పేదల ఇళ్లను మాత్రమే కూల్చుతోందని తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం తార్నాకలోని ఎర్రకుంట ఆక్రమణలపై సీనియర్ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది.

అయితే, ఈ సందర్భంగా 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎర్రకుంట చెరువు క్రమక్రమంగా ఆక్రమణలకు గురవుతూనే వస్తుందని పిటిషనర్ కోర్టుకు విన్నవించారు. ఈ విషయంలో జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు, హైడ్రా, లేక్ ప్రొటెక్షన్ కమిటీకి ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడని పిటిషనర్ తన వాదనలు పకడ్బందీగా వివరించారు. ఈ క్రమంలోనే ధర్మాసనం కలుగజేసుకుని.. జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వాళ్లు కేవలం పేదోళ్ల ఇళ్ల మీదే పడ్డారని, వాళ్ల ఇళ్లను మాత్రమే టార్గెట్‌గా చేసుకుని కూలుస్తున్నారని వ్యాఖ్యానించింది. ఇలాంటి అసలైన ఫిర్యాదులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని ప్రశ్నించింది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీతో పాటు హైడ్రా, నీటి పారుదల శాఖలకు హైకోర్టు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. కేసులో తదుపరి విచారణ ఈనెల 16కు వాయిదా వేసింది.

## టీచర్లకు సర్కార్ ట్రీట్!


మొదటి పేజీ తరువాయి



ఈ నిర్ణయంతో ఇప్పటినుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు.. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బంది అందరికీ ఫ్రీగా ఉదయం అల్పాహారం.. మధ్యాహ్న భోజనం అందించనున్నారు.

ఇప్పటివరకు గవర్నమెంట్ స్కూళ్లలో కేవలం విద్యార్థులకు మాత్రమే మధ్యాహ్న భోజన పథకం.. కొన్నిచోట్ల సీఎం అల్పాహార పథకం అమలు అవుతుండగా.. దాన్ని ఉపాధ్యాయులకు కూడా విస్తరించనున్నారు. తెలంగాణ కేబినెట్ తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యాసంస్థల్లో టీచర్లు, లెక్చరర్లు మరికొంత ఎక్కువ సమయం గడపడానికి.. విద్యార్థులకు మరింత అందుబాటులో ఉండేందుకు వీలు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యా రంగ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 'నీట్' విద్యార్థులకు బిగ్ అలర్ట్.. కౌన్సెలింగ్ కంప్లీట్ గైడ్‌లైన్స్ విడుదల



**న్యూస్ డెస్క్ 02 జూలై ఇది కద నిజం** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ యూజీ రీ-ఎగ్జామ్ ఫలితాలను విడుదల చేసిన తర్వాత, వైద్య విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలకమైన కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీ కోసం మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ ఈ ప్రక్రియను నిర్వహిస్తుంది. అయితే, కౌన్సిలింగ్ ప్రక్రియ నాలుగు రౌండ్లలో నిర్వహించనున్నారు. మొదటి దశలో భాగంగా అర్హత సాధించిన విద్యార్థులు ఎంసీసీ అధికారిక వెబ్‌సైట్ mcc.nic.in లో రిజిస్టర్ చేసుకుని, నాన్-రిఫండబుల్ కౌన్సిలింగ్ ఫీజుతో పాటు రిఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్‌ను ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. రెండో దశలో విద్యార్థులు తమకు నచ్చిన మెడికల్ కాలేజీలు, కోర్సులను ప్రాధాన్యతా క్రమంలో ఎంచుకోవాలి. ఎక్కువ ఆప్షన్లు ఇవ్వడం వల్ల సీటు దక్కే అవకాశాలు పెరుగుతాయి.

ఇక మూడో దశలో సెలెక్ట్ చేసుకున్న కాలేజీల జాబితాను గడువు ముగిసేలోపు లాక్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ లాక్ చేయడం మర్చిపోతే, గడువు ముగిశాక సిస్టమ్ ఆటోమేటిక్‌గా లాక్ చేస్తుంది. ఒకవేళ లాక్ చేసిన తర్వాత ఆప్షన్లను మళ్లీ మార్చడం కుదరదు. నాలుగో దశలో భాగంగా అభ్యర్థి ఆలిండియా ర్యాంక్ (ఎయిర్), రిజర్వేషన్ కేటగిరీ, కాలేజీల్లో సీట్ల లభ్యత, క్యాండిడేట్ ఇచ్చిన వెబ్ ఆప్షన్ల ఆధారంగా కంప్యూటర్ అల్గారిథమ్ ద్వారా సీట్లను కేటాయిస్తారు. ఐదో దశలో సీటు పొందిన విద్యార్థులు అలాట్‌మెంట్ లెటర్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. ఆ అలాట్‌మెంట్ లెటర్‌ను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకుని, తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో సహా నిర్దేశిత గడువులోగా కేటాయించిన కాలేజీకి వెళ్లి జాయిన్ అవ్వాల్సి ఉంటుంది.

# ప్రతి కార్యకర్తకు అండగా నేనున్నా: మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 2: జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండలంలో భారత రాష్ట్ర సమితి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సమావేశమయ్యారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ఓటరు వివరాల సేకరణపై సమీక్ష నిర్వహించి, విధి నిర్వహణలో ఎదురవుతున్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా పారదర్శకంగా పని చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఒత్తిళ్లకు, ఆందోళనలకు గురికావద్దని, ప్రతి కార్యకర్తకు అన్ని వేళలా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పిట్లంలో రాష్ట్ర మంత్రి

## పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం




ఇది కద నిజం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జూలై 2: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. బాన్సువాడ నియోజకవర్గం నుంచి పిట్లం మీదుగా హైదరాబాద్‌కు వెళు_న్న సందర్భంగా పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ ఆవైజ్ బేగ్, శబ్దం రెడ్డి, ఏ. అశోక్, నవీన్ మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

# మియాపూర్ లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

ఇది కద నిజం:

ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ మరియు ఆన్‌లైన్ అప్‌డేషన్ ప్రక్రియ పురోగతిని సమీక్షించేందుకు నారాయణ్ అమిత్ ఐఏఎస్ , మియాపూర్ సర్కిల్‌లో పర్యటించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా క్షేత్ర సిబ్బందితో మాట్లాడి, ఫారాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపిణీలో ఖచ్చితత్వం పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనిని పూర్తి చేయాలని సూచించారు.

లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం, అంకితభావంతో కృషి చేయడం ఎంతో అవసరమని నొక్కిచెప్పారు. ఆన్‌లైన్ అప్‌డేషన్‌లో ఎలాంటి జాప్యం లేకుండా, పూర్తి పారదర్శకతతో ప్రక్రియను నిర్వహించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ముక్తా మహబూబ్ పేట్, మయూరినగర్, హాఫీజ్ పేట్ ఏరియాస్ ను సందర్శించారు. ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రతి దశలోనూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.



# పిట్లంలో యువకుడి ఆత్మహత్య



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జూలై 2 : కామారెడ్డి జిల్లా పిట్లం గురువారం ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. హోటల్‌లో కార్మికుడిగా పనిచేస్తున్న యువకుడు మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు, ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పిట్లం ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో ఇంకా ఎన్ని రోజులు చెలగాటం?

- హైదర్‌గూడ పోచమ్మ ఆలయ వీధిలో మారని నరకం!
- పత్రికల్లో వచ్చినా కదలని యంత్రాంగం.. స్థానికుల తీవ్ర ఆగ్రహం
- తాత్కాలిక తూతూమంత్రాలు వద్దు.. శాశ్వత పరిష్కారం చేయండి
- గుంతల్లో మురుగు.. గ్లాసుల్లో విషం!
- అధికారులారా.. ఇంకెన్నాళ్లీ అలసత్వం?



ఇది కద నిజం, అత్తాపూర్: ఒక సమస్య వస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్తారు. వినతి పత్రాలు ఇస్తారు. అప్పటికీ స్పందించకపోతే పత్రికల ద్వారా తమ గోడును వెళ్లబోసుకుంటారు. హైదర్‌గూడ పోచమ్మ ఆలయం సమీపంలోని డ్రైనేజీ ముప్పుపై గతంలోనే పత్రికాముఖంగా క్షేత్రస్థాయి పరిస్థితిని కళ్లకు కట్టినట్లు వివరించినా బాధ్యతగల అధికారుల్లో మాత్రం చలనం రాలేదు. వార్తలు వస్తున్నా, ప్రజలు రోగాల బారిన పడుతున్నా పట్టించుకోని నిర్లక్ష్య వైఖరిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 25 రోజులకు పైగా రోడ్లపై నల్లటి మురుగునీరు ఏరులై పారుతోంది. అంతటితో ఆగకుండా, ఈ మురుగునీరు సరిగ్గా తాగునీటి పైపుల వాల్వ్ గుంతల్లోకి చేరుతోంది. ఫలితంగా ఇళ్లలోకి సరఫరా అయ్యే తాగునీరు కలుషితమై విషతుల్యంగా మారుతోంది. "మేము తాగేది నీళ్లా? లేక రోగాలనా?" అని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని, ఈ కలుషిత నీటిని వాడటం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ప్రజా ఆరోగ్యంతో ఇంతలా చెలగాటమాడుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నిస్తున్నారు. "ఫిర్యాదు చేసినప్పుడు సిబ్బంది రావడం, పైపైన నీటిని తోడేసి వెళ్లడం ఒక ప్రహసనంగా మారింది. వారు వెళ్లిన కాసేపటికే పరిస్థితి మళ్లీ మొదటికొస్తోంది. మాకు కావాల్సింది ఇలాంటి కంటితుడుపు చర్యలు కావు శాశ్వత పరిష్కారం!" చేయాలని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, మున్సిపల్ సిబ్బంది తమ ఏసి గదుల నుంచి బయటకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి. పత్రికా వార్తలను సైతం బేఖాతరు చేస్తూ కాలయాపన చేయడం తగదు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి, డ్రైనేజీ లీకేజీని అరికట్టడంతో పాటు తాగునీటి పైపులను ప్రక్షాళన చేయాలి. లేనిపక్షంలో స్థానిక ప్రజల ఆగ్రహానికి, పెద్ద ఎత్తున నిరసనలకు అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# వి బి జి రాంజి బిల్లు ను రద్దు చేయాలనీ నిరసన ర్యాలీ

ఇది కద నిజం, కుత్బుల్లాపూర్ 02 జూలై :సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వి.బి.జి. రాంజీ బిల్లును రద్దు చేయాలనీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలనీ. షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ




వి. బి. జి రాంజీ బిల్లును రద్దు చేయాలని. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల దేశవ్యాప్త నిరసనలో భాగంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్. జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య, పాల్గొని మాట్లాడుతూ

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని, గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న వి.బి.జి. రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని . గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది మంది నిరుపేద కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భరోసా కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని అమలు పరచడంలో కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పని దినాలను తగ్గించడం, నిధుల విడుదలలో జాప్యం, కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం వంటి చర్యల వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే

వి.బి.జి రాంజీ. బిల్లును వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు. కే శీను కనకయ్య, కరుణాకర్, వీరేష్, యాదవరెడ్డి, ఆంజనేయులు, తిమ్మప్ప, మల్లారెడ్డి, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ భిక్ష పెట్టిన చేతులకే ద్రోహమా..?

## కడప ఎంపీ అవినాష్ రెడ్డి



కడపజిల్లా జూలై 02 ఇది కద నిజం, జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామంలో గత అర్ధరాత్రి సమయంలో స్థానిక బిజెపి ఎమ్మెల్యే

ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బి రామిరెడ్డి ఆదేశానుసారం కూటమి కార్యకర్తలు, నాయకులు కలిసి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని మూడు ముక్కలుగా ద్వశీసం చెయడం జరిగిందంటూ.. జమ్మలమడుగు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు,నాయకులు మధ్య పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని జోహార్ వైయస్ఆర్ అంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, కడప అంజద్ భాష తదితరులు

మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయ భిక్ష పెట్టిన చేతులకే ద్రోహమా అంటూనే, మహానేత వైఎస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దేవగుడి సోదరుల దుశ్చర్య అత్యంత హేమనీయం అన్నారు. ఈరోజు భౌతికగా విగ్రహాన్ని కూల్చగలరేమో కానీ, ప్రజా హృదయాల్లోని వైఎస్ఆర్‌ని కానే కాదు అని ఎంపీ అవినాష్ రెడ్డి మండిపడ్డారు. దేవగుడి సోదరుల దుర్మార్గాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. ఆర్థిక, రాజకీయ భిక్ష పెట్టిన నేతపైనే ఇంత కక్షా? డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహ ధ్వంసం దేవగుడి సోదరుల బరితెగింపుకు పరాకాష్ట అన్నారు. నమ్మకద్రోహానికి నిలువెత్తు రూపం దేవగుడి సోదరులు అంటూ తమకు జీవితాన్నిచ్చిన మహానేత వైఎస్ఆర్ విగ్రహాన్నే కూల్చేస్తారా అని మండిపడ్డారు. మహానేత వైఎస్ఆర్ విగ్రహంపై దాడి దేవగుడి సోదరుల నీచ రాజకీయాలకు నిదర్శనం అంటూ కాలమే వీరికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమములో ప్రొద్దటూరు మాజి ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మాజి మంత్రివర్యులు అంజాద్ బాషా, నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహారెడ్డి మరియు రాష్ట్ర ఎస్ఈసి మెంబెర్ గిరిధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా 'వికసిత్ భారత్' వి బి రామ్ జి ప్రారంభం

## రాపూరు ఎంపీడీవో కార్యాలయంలో 'వికసిత్ భారత్' ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన అధికారులు, నేతలు



నెల్లూరు జిల్లా రాపూరు ఇది కద నిజం, : అన్నమయ్య జిల్లారైల్వే కోడూరు నియోజకవర్గం ముక్కలవారిపల్లిలో 'వికసిత్ భారత్ – వి బి రామ్ జి' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వసుంధరమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, టీడీపీ శ్రేణులు ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని టెలివిజన్ స్క్రీన్ ద్వారా వీక్షించారు.?ఈ సందర్భంగా ఎంపీడీవో వసుంధరమ్మ మాట్లాడుతూ.. 125 రోజుల సమతుల్య ప్రగతి అనే నినాదంతో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను మండలంలోని 21 పంచాయతీల ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్ర, టీడీపీ నాయకులు నలవడ్ల వెంకటరమణారెడ్డి, కొండ్లపూడి రాఘవరెడ్డి, పచ్చిగళ్ళ రత్నయ్య, సమయం ప్రసాద్, కూకటి పెంచలయ్యయాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్

## బాత్రూమ్‌లో జారి పడిన అఖిల్



అక్కినేని అఖిల్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. 'అఖిల్' సినిమాతో హీరోగా వచ్చిన ఆయన తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నారు. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినప్పటికీ సరైన హిట్ సాధించలేకపోయారు. ఇక 2023లో అఖిల్ నటించిన 'ఏజెంట్' సినిమా బాక్సాఫీసు వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. దీంతో మూడేళ్లపాటు ఇండస్ట్రీకి దూరం అయిన ఆయన మళ్లీ 'లెనిన్' మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు రాబోతున్నారు. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్స్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూలై 10న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్‌లో భాగంగా అఖిల్ ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించారు. 'ఏజెంట్' సినిమా విడుదలైన మూడు నెలల తర్వాత తనకు ఒక ఊహించని పెద్ద యాక్సిడెంట్ జరిగిందని ఆయన వెల్లడించారు.

తాను ఒకరోజు ఇంట్లోని బాత్‌రూమ్ ఫ్లోర్ తడిగా ఉండటంతో అకస్మాత్తుగా కాలు జారి కింద పడిపోయానని అఖిల్ చెప్పారు. దురదృష్టవశాత్తూ తాను కింద పడిన చోట ఒక పగిలిన గాజు ముక్క ఉండటంతో, అది తనకు బలంగా గుచ్చుకుందని అన్నారు. ఆ గాయం చాలా తీవ్రంగా అవ్వడంతో వెంటనే ఆసుపత్రిలో చేరాల్సి వచ్చిందని, పరిస్థితి విషమించడంతో వైద్యులు తనకు ఏకంగా రెండుసార్లు సర్జరీలు చేయాల్సి వచ్చిందని వివరించారు. ఆ గాయం తగ్గేందుకు ఏకంగా 48 కుట్లు వేశారని అఖిల్ చెప్పుకొచ్చారు. ఈ సర్జరీల తర్వాత పూర్తిగా కోలుకుని, మళ్లీ పాత స్థితికి రావడానికి తనకు ఏకంగా 16 నెలల సుదీర్ఘ సమయం పట్టిందని అఖిల్ ఆవేదన వ్యక్తం చేశారు. 'ఏజెంట్' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోవడం ఒకవైపు బాధను కలిగిస్తే.. ఈ ప్రమాదం తనను శారీరకంగా మరింత దెబ్బతీసిందని అన్నారు. అందుకే తాను చాలా కాలం పాటు సినిమాలకు, షూటింగ్‌లకు దూరంగా ఉండాల్సి వచ్చిందని వెల్లడించారు.

## 'జననాయగన్' అప్డేట్

తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన చివరి సినిమా 'జననాయగన్'. హెచ్ వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఇందులో విజయ్‌తో పాటు పూజా హెగ్డే, మమితా బైజు, ప్రకాష్ రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, బాబీ డియోల్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. పూర్తి స్థాయిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టే ముందు విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో 'జననాయగన్' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎప్పుడెప్పుడు థియేటర్స్‌లోకి వస్తుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా ఈ ఏడాది జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. కానీ, చిత్ర నిర్మాతలు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ మధ్య తలెత్తిన కొన్ని వివాదాలు, సమస్యల కారణంగా సినిమా విడుదల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. అంతేకాకుండా, ఈ మధ్య కాలంలో సినిమాకు సంబంధించిన కొన్ని కీలకమైన సీన్స్ ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడం చిత్రబృందాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేసింది.

దీంతో వెంటనే అలర్ట్ అయిన మేకర్స్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి, పైరసీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. సినిమా రిలీజ్ పదే పదే వాయిదా పడుతుండటంతో విజయ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈనేపథ్యంలో.. తాజాగా, 'జననాయగన్'కు సంబంధింది సోషల్ మీడియాలో ఒక క్రేజీ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. అన్ని అడ్డంకులను దాటుకుని 'జననాయగన్' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైందని తెలుస్తోంది. ఈ సినిమాను జులై 31న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లు టాక్. అంతేకాకుండా, ఈ సినిమా రీసెంట్‌గా సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకుందని సమాచారం. సినిమాలో ఉన్న పవర్‌ఫుల్ పొలిటికల్ డైలాగ్స్, యాక్షన్ ఎపిసోడ్స్ కారణంగా సెన్సార్ సభ్యులు ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసినట్లు నెట్టింట పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఎన్నో నెలలుగా ఎదురుచూస్తున్న తమ ప్రియతమ నటుడి చివరి సినిమా థియేటర్లలోకి రాబోతుందనే వార్త తెలియడంతో విజయ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పండుగ చేసుకుంటున్నారు.




## విశ్వంభర రిలీజ్ డేట్ ఫిక్స్



ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉన్న మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్స్ కారణంగా కొంత డిలే అవుతూ వస్తోంది. ఒక రకంగా చెప్పాలంటే, 'గేమ్ చేంజర్' సినిమాతో సమానంగా-అంటే కొంచెం అటు ఇటుగా రిలీజ్ కావాల్సి ఉన్న సినిమా ఇది. వీఎఫ్ఎక్స్ వర్క్స్ పర్ఫెక్ట్ అయ్యాకే రిలీజ్ డేట్ ప్రకటిద్దామని ఇప్పటివరకు ఆగుతూ వచ్చారు.


వశిష్ఠ దర్శకత్వంలో సోషల్ ఫాంటసీ మూవీగా రూపొందిన ఈ సినిమా మీద టాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో మంచి ఆసక్తి ఉంది. దానికి తోడు మెగాస్టార్ చిరంజీవి క్రేజ్, ఆయన గతంలో చేసిన ఇలాంటి సినిమాల అనుభవాల నేపథ్యంలో, ఈ సినిమా ఎలా ఉంటుంది అని ఫ్యాన్స్ తో పాటు టాలీవుడ్ ప్రేక్షకులు అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

ఇక తాజాగా టాలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు, ఈ సినిమాని ఈ ఏడాది దసరా సందర్భంగా అక్టోబర్ 16వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాని వశిష్ఠ డైరెక్ట్ చేయగా, యూవీ క్రియేషన్స్ బ్యానర్ మీద ప్రభాస్ సన్నిహితులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

## 'డీసీ' రిలీజ్ డేట్ ఫిక్స్

దర్శకుడిగా వరుస బ్లాక్‌బస్టర్‌లతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్ ఇప్పుడు హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'డీసీ' విడుదల తేదీని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ ఈ సినిమాను ఒకేసారి రిలీజ్ చేయనున్నారు. రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది.

పోస్టర్‌లో ప్రధాన పాత్రల లుక్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌లో రా అండ్ రస్టిక్ గ్యాంగ్‌స్టర్ ప్రపంచాన్ని, హై వోల్టేజ్ యాక్షన్‌ను దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ తనదైన శైలిలో ఆవిష్కరించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'డీసీ' అనే టైటిల్ వెనుక కూడా ఆసక్తికరమైన అంశం ఉంది. కథలోని రెండు ప్రధాన పాత్రలైన దేవదాస్ మరియు చంద్ర పేర్లలోని తొలి అక్షరాలతో ఈ టైటిల్‌ను రూపొందించారు. ఈ ఇద్దరి మధ్య జరిగే గ్యాంగ్‌స్టర్ పోరాటమే సినిమా ప్రధాన కథాంశంగా ఉండనుంది. 'కెప్టెన్ మిల్లర్', 'రాకీ' వంటి చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ఈ చిత్రాన్ని తన ప్రత్యేక డార్క్ విజువల్ స్టైల్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. అరుణ్ రంజన్ అందించిన స్క్రీన్‌ప్లే సినిమాకు మరో ప్రధాన బలంగా నిలుస్తుందని చిత్ర బృందం చెబుతోంది.




ఈ చిత్రంలో బాలీవుడ్ నటి వామికా గబ్బి కథానాయికగా నటిస్తోంది. ఓటీటీతో పాటు దక్షిణాది చిత్రాల్లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్న ఆమెకు 'డీసీ' కీలక చిత్రం కానుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. లోకేష్ కనగరాజ్ రగ్గడ్ లుక్, వామికా గబ్బి నటన సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. సినిమాకు సంగీతాన్ని రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. గతంలో లోకేష్ దర్శకత్వంలో వచ్చిన 'విక్రమ్', 'లియో' చిత్రాలకు అనిరుధ్ అందించిన సంగీతం విశేష ఆదరణ పొందింది. ఇప్పుడు హీరోగా లోకేష్ నటిస్తున్న తొలి చిత్రానికి కూడా ఆయన అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళు‌ందనే అంచనాలు ఉన్నాయి. భారీ నిర్మాణ విలువలతో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుండగా, లోకేష్ కనగరాజ్ హీరోగా ఎలాంటి విజయాన్ని అందుకుంటారనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.